సిరిసిల్ల టౌన్: పూజలో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ

వేములవాడ రూరల్: కుంకుమపూజలో పాల్గొన్న మహిళలు

సిరిసిల్ల టౌన్: మండపంలో కొబ్బరికాయ కొడుతున్న మనీద్ కమిటీ అధ్యక్షుడు ఎండీ సలీం

దాడి కేసులో ఒకరి అరెస్ట్

చందుర్తి సెప్టెంబర్16: ఓ ఇంటి తగాదా విషయంలో ఓ కుటుంబ సభ్యులపై దాడి చేసిన వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్ పంపినట్లు ఏఎస్ఐ బాబు సోమవారం తెలిపారు. ఏఎస్ఐ కథనం ప్రకారం.. ఎన్గల్ గ్రామంలో గుంటి మల్లేశం, మ్యాకల జలంధర్‌కు ఇంటి భూవిషయంలో కొద్ది రోజులుగా గొడవలు ఉన్నాయి. గుంటి మల్లేశంకు మిత్రుడైన చందుర్తి చెందిన బొల్లు మనోజ్ భూవివాదంపై జలంధర్‌తో పాటు అతడి కుటుంబ సభ్యులపై దాడి చేశాడు. ఈ మేరకు మనోజ్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఏఎస్ఐ బాబు తెలిపారు.

కుంకుమార్చనలు.. అన్నదానాలు

ఘనంగా గణేశ్ నవరాత్రోత్సవాలు

సిరిసిల్ల రూరల్: వినాయక మండపంలో పూజలు చేస్తున్న నవతేజ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సంస్థ చైర్మన్ గంద్ర యాదగిరి రావు, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు

సిరిసిల్ల టౌన్, సెప్టెంబర్ 16: జిల్లాలో గణేశ్ నవరాత్రోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. సోమవారం పట్టణంలోని పలు మండపాల్లో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ పాల్గొని పూజలు చేశారు. ఇక్కడ బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, అర్బన్ బ్యాంకు వైస్ చైర్మన్ అడ్డగట్ట మురళి, అర్బన్ బ్యాంకు డైరెక్టర్ బుర్ర రాజుగౌడ్ ఉన్నారు. అలాగే సిరిసిల్లలో న్యాయవాది జవ్వాజి ప్రసాద్‌గౌడ్ కార్యాలయంలో నిర్వహించిన వినాయక పూజా కార్యక్రమంలో సిరిసిల్ల మనీదు కమిటీ అధ్యక్షుడు ఎండీ సలీం, మాజీ అధ్యక్షుడు యూసఫ్ పాల్గొన్నారు.

వేములవాడ రూరల్, సెప్టెంబర్ 16: బొల్లారంలో పవర్‌యూత్ ఆధ్వర్యంలో వినాయక మండపం వద్ద కుంకుమ పూజ చేపట్టారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఇక్కడ యూత్ సభ్యులు రాకేశ్, రమేశ్, వంశీ, వివేక్, శివ, రంజిత్, రాహుల్, గౌతమ్, అభిషేక్, మాజీ సర్పంచ్ మల్లేశం, మల్లికార్జున్, వినోద్ ఉన్నారు.

సిరిసిల్ల రూరల్, సెప్టెంబర్ 16: పెద్దూరు శివారులో మెడికల్ కళాశాల వర్క్ షెడ్‌లోని వినాయక మండపంలో నవతేజ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సంస్థ చైర్మన్ గంద్ర యాదగిరిరావు, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమా న్ని వారు ప్రారంభించారు. ఇక్కడ చెన్నమనేని కమలాకర్‌రావు, జహంగీర్ ఉన్నారు.

నిమజ్జన సరళిని పరిశీలించిన విప్

గణనాథుడి శోభాయాత్రకు హాజరైన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ టౌన్, సెప్టెంబర్ 16: పట్టణంలో గణనాథుని నిమజ్జన సరళిని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్ పరిశీలించారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ, ప్రజలు శాంతియుతంగా నిమజ్జనాన్ని జరుపుకోవాలని సూచించారు. నిమజ్జన ప్రాంతాల్లో భారీ క్రేన్లను ఏర్పాటు చేశామని, భక్తులకు ఇబ్బందులు కలుగకుండా అన్ని వసతులు కల్పించామని తెలిపారు. ఇక్కడ ఏఎస్పీ శేషాద్రినీరెడ్డి, ఇన్‌చార్జి కమిషనర్ సంపత్‌రెడ్డి, అధికారులు ఉన్నారు.

ఇల్లు ఖాళీ చేసిన నిర్వాసితుడు

ఇంటిని ఖాళీ చేసి వెళ్తున్న మల్లయ్య కుటుంబ సభ్యులు

వేములవాడ రూరల్, సెప్టెంబర్ 16: మిడ్‌మానేరు బ్యాక్‌వాటర్ చేరడంతో ఓ నిర్వాసితుడు తన ఇంటిని ఖాళీ చేశాడు. వివరాల్లోకి వెళ్తే.. వేములవాడ మండలం సంకెపల్లికి చెందిన బుర్ర మల్లయ్యకు ఇంటి పరిహారం రాకపోవడంతో పాత గ్రామంలోనే ఉంటున్నాడు. ఇటీవల మిడ్‌మానేరులో పూర్తిస్థాయిలో నీటిని నిల్వ చేయడంతో బ్యాక్ వాటర్ మల్లయ్య ఉంటున్న ఇంటి సమీపానికి చేరుకుంది. తన కుటుంబ సభ్యులతో కలిసి ఇంటిలోని సామగ్రితో ఆర్‌అండ్‌ఆర్ కాలనీకి చేరుకున్నాడు. కాగా, తనకు పరిహారం రాలేదని ఎన్నిసార్లు అధికారులకు విన్నవించినా ఫలితం లేదని, తన ఇంటి వరకు బ్యాక్‌వాటర్ వచ్చిందని.. ప్రభుత్వం ఆదుకోవాలని కోరాడు. మల్లయ్య పరిస్థితి గురించి కాంగ్రెస్ నాయకుడు పరశురాములు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లాడు. మల్లయ్యకు పరిహారం అందించేలా అధికారులతో మాట్లాడుతానని విప్ హామీ ఇచ్చారని నాయకులు తెలిపారు.

నెమలిని కాపాడిన యువకులు

నెమలిని అటవీశాఖ అధికారులకు అప్పగిస్తున్న యువకులు

చందుర్తి, సెప్టెంబర్16: బండపల్లిలోని చెరువు కట్ట ప్రాంతంలో కాలుకు గాయమై ఇబ్బంది పడుతున్న జాతీయ పక్షి నెమలిని సోమవారం యువకులు నాగరాజు, వేణు, మనిసాగర్ కాపాడారు. వెంటనే అటవీశాఖ సెక్షన్ అధికారి అన్వర్ హుస్సేన్ సమాచారం ఇచ్చారు. వారు వైద్యం చేసిన తర్వాత నెమలిని అటవీ ప్రాంతంలో వదిలిపెట్టారు. యువకులను అటవీశాఖ అధికారులు అభినందించారు.

ఎస్సారార్ @ 26.71టీఎంసీలు

- **నిండుగా శ్రీ రాజరాజేశ్వర జలాశయం**

బోయినపల్లి, సెప్టెంబర్ 16: శ్రీ రాజరాజేశ్వర జలాశయంలో సోమవారం నాటికి 26.71టీఎంసీల నీరు నిల్వ ఉన్నది. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నుంచి వరద కాలువ ద్వారా 9,726క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండగా, అంతే మొత్తంగా దిగువకు వదులుతున్నట్టు ఇంజినీరింగ్ అధికారులు తెలిపారు. ప్రాజెక్టు నిండుగా ఉండడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

నిండుగా శ్రీ రాజరాజేశ్వర జలాశయం

రామగుండానికి వందేభారత్ రైలు

- **పచ్చజెండా ఊపి ప్రారంభించిన ఎంపీ**

రామగుండం నుంచి రైలును ప్రారంభిస్తున్న ఎంపీ వంశీకృష్ణ

జ్యోతినగర్(రామగుండం), సెప్టెంబర్ 16 : వందేభారత్ రైలు సోమవారం రాత్రి రామగుండం రైల్వేస్టేషన్‌కు వచ్చింది. మహారాష్ట్రలోని నాగ్‌పూర్ నుంచి సికింద్రాబాద్ వరకు నడిచే ఈ రైలును ప్రధాని నరేంద్రమోదీ వర్చువల్ ద్వారా సోమవారం సాయంత్రం 4.15 గంటలకు ప్రారంభించగా, రాత్రి 8.48 గంటలకు రామగుండం స్టేషన్‌లోని రెండో ప్లాట్‌ఫామ్‌కు చేరింది. తిరిగి 9.01 గంటలకు సికింద్రాబాద్‌కు బయలుదేరగా, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పచ్చజెండా ఊపి ప్రారంభించారు. ఇక్కడ రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, మేయర్ డాక్టర్ అనిల్‌కుమార్, బీజేపీ నాయకురాలు కందుల సంధ్యారాణి, కార్పొరేటర్ కన్నూరి సతీశ్‌కుమార్, రైల్వే ఏడీఆర్ఎన్ రాజీవ్ గంగోలీ, సీనియర్ ఈడీఎన్ వామనమూర్తి, అసిస్టెంట్ కమర్షియల్ మేనేజర్ రవి, ఏడీఈఈ రాజ్‌మోహన్, రాజేశ్‌కుమార్, ఏడీఎన్ గుప్తా, రజినీశ్, రైల్వే అధికారులు, రైల్వే మజ్దూర్ యూనియన్ చైర్మన్ ఎం రామారావు పాల్గొన్నారు.



BOX OFFICE
SHIVATHANDAVAME
3వ వారం
శనివారం
సుదర్శన్
35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.30,6.00,9.30
SVC పంచిత - ఆర్.సి.పురం 11.00,2.30,6.15,9.30
శ్రీసాయిరామ్ ఎ/సి - మల్కాజ్‌గిరి 2.30,9.30
ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 5.05,10.15
Large Screen:11.35,2.45,8.05
PVR ఆర్.కె - బంజారాహిల్స్ 11.40,7.00,10.35
PVR పెంట్రల్‌మాల్ - ప